మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రిక

www.namasthehyderabad.in

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :203 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 21-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ..



**నమస్తే హైదరాబాద్ :** ఉదయం రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీష్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీష్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను వాయిదా వేశారు స్పీకర్ సభ, తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు బీఆర్ఎస్ సభ్యులు. వెల్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరేశారు బీఆర్ఎస్ సభ్యులు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. పరస్పరం పేపర్లు విసురుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్షల్స్‌కి, బీఆర్ఎస్ సభ్యులకి మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డారు స్పీకర్ గడ్డం ప్రసాద్. భూభారతి బిల్లును అడ్డుకోవద్దని సూచించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యులు దాడికి యత్నించారంటూ మండిపడ్డారు మంత్రి పొంగులేటి. సభలో గూండాగిరి, దాదాగిరి చేస్తామంటే కుదరంటూ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ లోపలా బయట అధికార, విపక్షాల మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడిచింది. అయితే, బీఆర్ఎస్ సభ్యులు.. స్పీకర్‌ను కొట్టేంత పనిచేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ పుటేజీ బయటకు వచ్చింది.

## ఈ-రేస్ కేసులో బిగ్ ట్విస్ట్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఓ కేసులో కాస్త ఊరట లభించిందని భావించగానే.. ఈడీ రూపంలో మరో షాక్ తగిలింది. ఏసీబీ నమోదు చేసిన కేసు నుంచి ఊరటనిస్తూ హైకోర్టు ఉత్తర్వులిచ్చి గంటలు గడవకముందే.. మరో బిగ్ ట్విస్ట్ ఇచ్చింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్. కేటీఆర్‌పై కేసు నమోదైంది. పీఎంఎల్‌ఏ, మనీలాండరింగ్ కింద కేటీఆర్‌పై కేసు నమోదు చేసింది. ఏసీబీ కేసు ఆధారంగానే ఈసీఐఆర్ నమోదు చేసింది ఈడీ. తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా అరవింద్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చింది. దీని ఆధారంగానే ఈడీ సైతం కేసు నమోదు చేసి విచారణకు ఉపక్రమించింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో అవినీతి జరిగిందంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ కేసు పెట్టింది. ఐఏఎస్ అధికారి దాన కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా చేర్చగా.. అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను ఏ2గా, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా చేర్చింది. వీరిపై అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1),(ఏ) రెడ్ విత్ 13(2) సెక్షన్ 409, 120 బి ప్రకారం కేసు నమోదు చేశారు.

## బీఆర్ఎస్ నేతల దుమ్ము దులిపిన సీఎం రేవంత్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా-ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రతి సమస్య భూమితో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం వంటివారు భూపోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూ పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేదే భూమని, పేదల భూములు పరిరక్షించేందుకే పటేల్, పట్వారీ వ్యవస్థలను సైతం రద్దు చేశారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అద్భుతమంటూ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని, ధరణి గురించి గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారని, కానీ వాస్తవాలు మరోలా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ పోర్టల్‌ను కేసీఆర్ కనిపెట్టలేదని, 2010లోనే ఒడిశా ప్రభుత్వం ఈ-ధరణిని తీసుకొచ్చిందని సీఎం వెల్లడించారు. ఒడిశా తెచ్చిన ధరణిలో లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పిందని, కాగ్ తప్పుబట్టిన ధరణిని తెలంగాణలో ఎందుకు పెట్టారని అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తనకంటే గొప్పోళ్లు లేరని అనుకుంటారని, అందుకే ఆయన అలా ప్రవర్తిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో

## వారు బలి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 20: మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున దీనిపై అసెంబ్లీలో కాదు, కోర్టులో తేల్చుకోవాలని సలహా ఇచ్చారు. హెచ్ఎమ్‌డీఏ భాగస్వామ్యం కాకున్నా.. దాని ఖాతా నుంచి ఆర్థికపరమైన అనుమతులు లేకుండానే రూ.54.88 కోట్లు చెల్లించేలా కేటీఆర్ ఒత్తిడి తెచ్చారన్నారు. ఆధారాలు కనిపిస్తున్నా.. అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయిస్తున్నారని మండిపడ్డారు. గతంలో

2లో

## అందుకే ఆ చట్టం తీసుకువచ్చాం..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మంత్రులు అసెంబ్లీలో లేరని మాజీ మంత్రి హరీష్‌రావు అనడం అన్యాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తాను సభలో ఉన్నానని.. గమనించాలని అన్నారు. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. 2020 ఆర్ఓఆర్ చట్టం వల్ల లక్షలాదిమంది రైతులకు నష్టం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నష్టపోయిన రైతులందరికీ భరోసా కల్పించేలా కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యనే ఆర్ఓఆర్ 2024 చట్టంపై సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన ధరణి లాంటి చట్టం గత రాచరిక పాలనలో ఉండేదన్నారు. తప్పు ఒకరు చేస్తే శిక్ష మాత్రం అమాయక ప్రజలు అనుభవించారని అన్నారు. ధరణి తప్పుడు రికార్డు వల్ల సిద్దిపేట జిల్లాలో మద్దెల కిష్టయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ధరణి తెచ్చి దళిత, గిరిజన, మైనార్టీ, బీసీలకు చెందిన వేల ఎకరాల భూములను గత పాలనలో తన్నుకుపోయారని ఆరోపించారు. తాము తెస్తున్న భూభారతి నిజమైన ప్రజల చట్టమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు.

## బస్సులో డ్రగ్స్ తరలిస్తూ అడ్డంగా బుక్కైన కేటుగాడు.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: నగరంలో హైదరాబాద్ కు చెందిన వసీమ్ ఖాన్ అనే వ్యక్తి విక్రయాలు చేస్తున్నట్లు నార్కోటిక్ బ్యూరో పోలీసుల పోలీసులు ముంబయి నుంచి హైదరాబాద్‌కు నిందితుడి నుంచి 320 గ్రాముల డ్రగ్స్‌తోపాటు కొన్నేళ్లుగా బస్సుల ద్వారా డ్రగ్స్ తీసుకువస్తూ ముంబయి నగరానికి చెందిన అయాన్ అనే మరో తెలిపారు. అతని కోసం గాలింపు చర్యలు చెప్పుకొచ్చారు. మరోవైపు హైదరాబాద్‌లో రెండు నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఓ ప్రముఖ మరోసారి డ్రగ్స్ పట్టుపడడం కలకలం రేపింది. ముంబయి నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి నగరంలో కు సమాచారం అందింది. అతనిపై నిఘాపెట్టిన బస్సులో డ్రగ్స్ తరలిస్తుండగా పట్టుకున్నారు. సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. విక్రయాలు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యక్తి పరారీలో ఉన్నట్లు టీ న్యాబ్ అధికారులు చేపట్టామని, నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని వేర్వేరు ఘటనల్లో గంజాయి తరలిస్తూ పట్టుపడిన ఫర్నీచర్ కంపెనీలో వాహనాలు నడిపే ఇద్దరు డ్రైవర్లు ద్వారా కేటుగాళ్లు గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు నిఘా పెట్టిన పోలీసులు పక్కా పథకం తనిఖీలు చేపట్టి డ్రైవర్లను అరెస్టు చేశారు. వీరు టెలికాం నగర్, గచ్చిబౌలి ఏరియాలోని జీహెచ్ఎంసీ పార్కు ప్రాంతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## అల్లు అర్జున్‌పై చర్యలు చేపట్టాలి

**నమస్తే హైదరాబాద్ :** ప్రచార మోజుతో ఓ మహిళ మరణానికి కారణమైన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌తోపాటు 'పుష్ప-2' ప్రొడక్షన్ టీం, సంధ్య థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 4న హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప-2' ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తొక్కిసలాట జరిగిన దుర్ఘటనపై మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా కాంగ్రెస్ అక్రమంగా కేసులు బనాయించట్లేదని తెలిపారు. రేసింగ్ స్కాంలో నిబంధనల ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకునే అధికారులు ముందుకెళ్తున్నారని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు ఫండ్స్ మంజూరు ఎలా చేస్తారని ప్రశ్నించారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారన్నారు.

# భూభారతి వచ్చేసింది....


- సకల కష్టాలకు ఇక చెక్...
- ప్రభుత్వం కొత్త ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని హర్షనీయమని
- డాక్టర్ కంకల ఎలేందర్
- తెలంగాణ అసెంబ్లీ లోని మీడియా పాయింట్ వద్ద ప్రసంగిస్తున్న డాక్టర్ కంకల ఎలేందర్



మేడిపల్లి డిసెంబర్ 20 (నమస్తే హైదరాబాద్): తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావడం హర్షనీయమని డాక్టర్ కంకల ఎలేందర్ అన్నారు.శు క్రవారం
తెలంగాణ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద డాక్టర్ కంకల ఎలేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షనీయమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి చట్టం లోని లోపాలను సవరిస్తూ రైతులకు తెలంగాణ ప్రజలకు మేలు చేసే విధంగా నూతన చట్ట%శీ% ఉన్నదని అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ చట్టం ఉపయోగపడుతుందని అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



నమస్తే హైదరాబాద్( శేర్లింగంపల్లి న్యూస్ ) శిల్పారామంలో కొనసాగుతున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాలో భాగంగా పలువురు కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో భాగంగా శుక్రవారం శ్రీనారాయణీ నాట్యాలయ గురువులు సంతోష్ కుమార్ తమాంగ్ శిష్య బృందం భరతనాట్య నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పుష్పాంజలి, నటేశకౌతం, శబ్దం, కీర్తన, తుంగ తరంగ గంగే, నట్టానం ఆదినార్, క్షేత్రీయ పదం, తిల్లాన అంశాలను ప్రదర్శించగా, జార్జియా అట్లాంటా నుంచి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి పుష్యమి లంక తన నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం పర్ణిక మాన్య తన శిష్య బృందంతో కలిసి ఆలపించిన సంగీత స్వర జారీ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.

# వేరు శనగ పంటకు రక్షణ కవచాలు

నమస్తే హైదరాబాద్ : రెట్కతులు వేసుకున్న వేరు శనగ పంటకు రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు. ప్రతి నిత్యం రైతన్నలు రాత్రి ప్రగల్లు కావలి ఉండాల్సి వస్తుంది. నాగర్ కర్నూల్ జిల్లా లోని బల్మూరు మండల పరిధిలోని గోదల్ శివారులో రైతులు వ్యవసాయ పంటగా వేరుశనగ వితుకున్నారు. చేతికి అందే సమయము లో అడవి పందుల బెడద ఉండడం తో.రైతులు ప్రతి వసాయ పోలం లో ఇదె పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన అడవి పందుల బెడద నివారణకు ఫారెస్ట్ అధికారులూ చర్యలు చేపట్టి రైతుల పంటలు నాశనం కాకుండా కాపాడాలని రైతన్నలు కోరుతున్నారు.

# యువ చైతన్య మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన డీఎస్పీ జి.రవి

నాగారం, నమస్తే హైదరాబాద్: (డిసెంబర్ 20) నాగారం గ్రామంలో క్రాంతి యువజన సంఘం 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని నిర్వహించే యువచైతన్య మహాసభ పోస్టర్ను సూర్యాపేట జిల్లా డిఎస్పి జి.రవి శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం,ఉపాధి, రాజకీయ చైతన్యం కై క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యువ సమ్మేళనం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. జనవరి 12న మహాసభను, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడలు, అదేవిధంగా గ్రామ స్థాయి క్రీడలు మహిళలకు ముగ్గుల పోటీలు, కోలాటం,చిరుత భజన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్యారమ్ బోర్డు,చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు క్రాంతి యువజన సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంఘం



వ్యవస్థాపకులు చిప్పలపల్లి విక్రమ్,గౌరవ అధ్యక్షులు చిప్పలపల్లి చిరంజీవి, కూరం వెంకన్న, చిప్పలపల్లి ఉపేందర్,దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి నాగార్జున, చిప్పలపల్లి బాలస్వామి,చిప్పలపల్లి శివ, పాల్వాయి క్లింటన్, పంది ప్రశాంత్, చిప్పలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుంది..

## పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి దేవరుప్పుల కోలుకొండ, చౌడూర్ గ్రామాల నాయకులతో కలిసి శుక్రవారం గ్రామ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి
ఈ సందర్భంగా మాట్లాడుతూ
ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు,పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో,
బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, దేవరుప్పుల మండల నల్ల శ్రీరాములు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుదు ఇనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి పాండు కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం బ్లూమ్స్ పాఠశాల 4వ వార్షికోత్సవ వేడుకలు

## హాజరైన మాజీ మంత్రి మల్లారెడ్డి


డిపల్లి డిసెంబర్ 20 (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాష్యం బ్లూమ్స్ పాఠశాల 4వ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాంకేతికత యొక్క ప్రాముఖ్యతనీ, దానివల్ల అద్భుతంగా మారే భవిష్యత్తునీ తెలుసుకొని, ప్రజల్లోఅవగాహన పెంచడంతో పాటు ఆ దిశగా విద్యారంగంలో మార్పులు చెయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇంజనీరింగ్,మెడిసిన్ తో పాటు విభిన్న రంగాలలో సాంకేతికత యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని, పలు సాంకేతిక విద్యలు నేర్చుకొని దేశానికి ఉపయోగపడే ఇన్వెన్షన్స్ చేసి టెక్నాలజిలో దేశాన్ని ప్రపంచానికే మార్గదర్శిగా నిలపాలని అకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడంతో పాటు వివిధ



పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్,నాయకులు బండి శ్రీరాములు, పాఠశాల సిఈవో జక్కుల చైతన్య,డీన్ అర్చన, ప్రిన్సిపాల్ సలోని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డ ట్రాక్టర్లు ..





## కేసు నమోదు చేసిన ఎస్సై సృజన్ కుమార్

దేవరుప్పుల డిసెంబర్ 20(నమస్తే హైదరాబాద్ ) దేవర్పుల మండలం గొల్లపల్లి వాగులో శుక్రవారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఎస్సై సృజన కుమార్ తెలిపారు . ఘటన వివరాలు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపెల్లి గ్రామానికి చెందిన నన్ను బాల రమేష్, నన్ను బాల యాక స్వామి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి రెండు ట్రాక్టర్లు ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


# కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో. ...హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం..

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం శేరిలి%శీ%గంపల్లి కమిటీ ఆధ్వర్యంలో చందానగర్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పైన చేసిన వాక్యాలపై నిరసనగా అమీషా దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరచడం అంటే దేశాన్ని అవమానించడమే . భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అమిత్ షా గద్దెనెక్కిన తర్వాత అంబేద్కర్ ని అవమానించడం అత్యంత హేయమైన చర్య .బిజెపి ప్రభుత్వం తక్షణమే అమీషాను తన పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలి దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పౌరులకు క్షమాపణ చెప్పాలి. భారతదేశ పౌరులకు దేశ ప్రజలందరికీ అంబేద్కర్ దేవుడు. బిజెపి ప్రభుత్వము అమిత్షాను భర్త రఫ్ చేయకపోతే దేశ ప్రజలు నరేంద్ర మోడీని అమిత్ షాను బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తారని హెచ్చరించారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే అమిత్ షాకు కేంద్రంలో హెూంమంత్రి దక్కిందని విషయాన్ని మర్చిపోయారని అన్నారు. ఈ దేశంలో ప్రతి మనిషి ఆత్మ గౌరవంగా బ్రతుకుతున్నాడు అంటే అది




కేవలం అంబేద్కర్. మతోన్మాద బిజెపి తన ఆలోచన ధోరణి మార్చుకోకపోతే ఈ దేశంలో మతకల్లో లాలు సృష్టించాలని ప్రయత్నం చేస్తే దేశ ప్రజలు కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని బొందపెడతారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండలకార్యదర్శి ఎస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు%%. వెంకటేష్, సి.రాజు, కెవిపిఎస్ నాయకులు సత్యము ,శ్రీనివాసు ,సిపిఎం శేర్లింగంపల్లి కార్యదర్శి శోభన్, కాంగ్రెస్ నాయకులు కవిరాజు, సూర్య ,సిఐటియు కార్యదర్శి కృష్ణ, వరుణ్ ,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇగ్నిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ కార్యక్రమం...




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) పాల్గొన్న డీసీపీ మాదాపూర్ డిసిపి వినీత్ లి: ఇగ్నిసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ యుఫోరియా 2024-2025 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి తులుగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్, పద్మశ్రీ జ్ఞాన గాంధీ హాజరయ్యారు.ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర కల్చరల్ క్రికెట్, డాన్సింగ్, బాక్సింగ్ ,లాంటి భరతనాట్యం, ఇలాంటి కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఇక్కడ ఈ పిల్లలు చేస్తున్న నృత్యాలు చూస్తుంటే నా స్కూల్ చిన్నతనం గుర్తొస్తున్నాయని ఆయన తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ స్కూల్ పిల్లలలో చదువుతో పాటు ఎంతో నైపుణ్యత, క్రీడా ఉత్సవం ఎంతగానో ఉంది అని కొనియాడారు. ఈ పిల్లలు చేస్తున్న నృత్యాలు చూస్తుంటే కళ్ళు చెదిరే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రదర్శనలు ఎంతో గొప్పగా ఉన్నాయని పిల్లలు బావి భవిష్యత్తులో మరింత పైకి ఎదగాలని మాదాపూర్ డిసిపి వినీత్ సూచించారు. అనంతరం పద్మశ్రీ జ్ఞాన గాంధీ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలకు సంబంధించిన అన్ని ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ స్కూల్ యాజమాన్యం పిల్లలకు ఎంతగానో చదువు చక్కగా చెప్పి వారి భవిష్యత్తును ఇంకా పైకి తీసుకెళ్లడానికి మరింత కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈవో దివ్య దంపతులతో పాటు, స్కూల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు

## మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్



నమస్తే హైదరాబాద్ : ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి సంక్షోభాన్ని నెట్టుకొస్తూ ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తుంటే ఓరువలేక టిఆర్ఎస్ నేతలు అసహనంతో మాట్లాడుతున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని గత ప్రభుత్వంలో ధరణి యాప్ ద్వారా సామాన్య ప్రజల ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, ఎన్నో భూములు బదిలాయింపులు జరిగాయని, ఎంతోమంది నాయకులు భూములను మింగేశారన్నారు. అధికారులను అడ్డం పెట్టుకొని గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కూడా కాజేశారన్నారు. భూ సమస్యలు లేకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి బిల్లును ప్రవేశపెట్టాలని తీర్మానం చేస్తే సభలో కూడా బిఆర్ఎస్ నేతలు గందరగోళం సృష్టించారని, అధికారం కోల్పోయి ఏడాది కావస్తున్న ఇంకా తామే అధికారంలో ఉన్నామని అపోహలో ఉన్నారని ఆయన గత పాలకులపై ఘాటుగా విమర్శలు చేశారు. కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ రాజ్యం అని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాటం చేయాల్సిన అసెంబ్లీ లో గందరగోళం సృష్టిస్తున్నారని, రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న గజ్వేల్ నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు పూర్తికాలేదని పనులన్నీ అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. నాలుగు కోట్ల రూపాయలతో పట్టణ శివారులో నిర్మించిన బస్టాండ్ నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. రింగ్ రోడ్డు బాయ్స్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో అసంపూర్తి నిర్మాణాలున్నాయారు . ఎన్నికలకు ఏడాది ముందే పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించలేదని కేవలం రాజకీయం కోసమే పేదలను మభ్యపెట్టారని అన్నారు. నియోజకవర్గంలో టిఆర్ఎస్ నేతల దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అందుకే ఔరంగజేబు వారసులు ఇప్పుడు రిక్షాలు నడుపుకుంటున్నారు..

సనాతన ధర్మం ప్రాముఖ్యత గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ సనాతన ధర్మం సురక్షితంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. ఆపద సమయంలో ప్రతి వర్గానికి.. మతానికి ఆశ్రయం కల్పించిన ఏకైక మతం సనాతన ధర్మం అని చెప్పారు. అయితే ఇలా హిందువులకు ఎప్పుడైనా ఆశ్రయం ఇవ్వడం జరిగిందా అనడమే కాదు.. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో, అంతకు ముందు పాకిస్థాన్‌లో, ఆఫ్ఘనిస్తాన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు.సనాతన ధర్మం ప్రాముఖ్యత గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ సనాతన ధర్మం సురక్షితంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. ఆపద సమయంలో ప్రతి వర్గానికి.. మతానికి ఆశ్రయం కల్పించిన ఏకైక మతం సనాతన ధర్మం అని చెప్పారు. అయితే ఇలా హిందువులకు ఎప్పుడైనా ఆశ్రయం ఇవ్వడం జరిగిందా అనడమే కాదు.. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో, అంతకు ముందు పాకిస్థాన్‌లో, ఆఫ్ఘనిస్తాన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు.ఆలయాల కూల్చివేతలను ప్రస్తావించిన సీఎం యోగి ఆదిత్యనాథ్ .. కొన్నిసార్లు కాశీలోని కాశీ విశ్వనాథ ఆలయాన్ని, కొన్నిసార్లు అయోధ్యలోని రామజన్మభూమిని, కొన్నిసార్లు మథురలోని శ్రీకృష్ణ జన్మభూమిని, కొన్నిసార్లు సంభాల్‌లోని కల్కి అవతారానికి చెందిన హరిహర భూమిని, కొన్నిసార్లు భోజ్‌లోని ఆలయాన్ని ధ్వంసం చేశారు. అన్ని సమయాలలో హిందూ దేవాలయాలు కూల్చివేయబడ్డాయి. ఈ దేవాలయాలను కూల్చివేయడం ద్వారా వారి వంశం నాశనం అయింది. రక్తపాతం జరిగింది. నేటికీ వారి వారసులు అష్టకష్టాలు పడుతూనే ఉన్నారని చెప్పారు.

# రెండు రాష్ట్రాల మధ్య ముదిరిన వివాదం..

దక్షణాదిన మరో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ముదురుతోంది. ఇప్పటిదాకా తమిళనాడు %-% కర్ణాటక మధ్య కావేరి జలాల విషయంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న పరిస్థితి నెలకొని ఉన్న విషయం తెలిసిందే..! తాజాగా తమిళనాడు %-% కేరళ మధ్య మరో వివాదం రాజుకుంది. కొద్ది నెలలుగా రెండు రాష్ట్రాల మధ్య మొదలైన సమస్య, ఇప్పుడు కేంద్రం దాకా వెళ్ళింది. ఇంతకీ కేరళ %-% తమిళనాడు మధ్య మొదలైన ఆ రచ్చకు కారణం ఏంటో తెలుసుకుందాం..!ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న విషయం ఏంటంటే మెడికల్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయడం. ఆసుపత్రిలో చికిత్స అనంతరం మిగిలిపోయిన మందులు, సర్జరీ తర్వాత తొలగించిన మానవ అవయవాలు.. ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలు వాటిని డిస్పోస్ చేసేందుకు పలు ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇస్తుంటాయి. అయితే ఆ ఏజెన్సీలు మెడికల్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేసి చేతులు దులిపేసుకుంటూ కాసులు దండుకుంటున్నాయి. అలాగే మరికొన్ని ఆస్పత్రులు నేరుగానే ఇలాంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటాయి.

ఇప్పుడు ఇదే అంశమై రెండు రాష్ట్రాల మధ్య వివాదం మొదలై రచ్చకు దారితీసింది. కేరళ నుంచి మెడికల్ వేర్థాలు తమిళనాడులోని పలుచోట్ల వదిలేసి వెళ్లిపోవడం చాలా రోజులుగా జరుగుతుంది. కేరళలోని తిరువనంతపురం రీజినల్ క్యాన్సర్ సెంటర్ కు చెందిన ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను తిరునల్వేలి జిల్లాలోని కొడెక్క నల్లూరు నడుక్క నల్లూరు, పాలవూరు కొండనగరం ప్రాంతాల్లో పడేసి వెళుతున్నట్లు స్థానికులు గుర్తించారు. పలుమార్లు అడ్డు చెప్పినా, ఏం పట్టనట్లు యథావిధిగా వ్యర్థాలను వదిలి వెళ్తున్నారు.

ఈ విషయంపై స్థానికుల్లో చాలా రోజులుగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాల్లో నిత్యం ఇదే విధంగా ఆసుపత్రి నుంచి వ్యర్థాలు పడేసి వెళ్లడంపై అనారోగ్యానికి కారణమవుతుందని స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఆందోళనలు చేపట్టాయి. చాలా రోజులుగా జరుగుతున్న ఈ విషయంపై తమిళనాడు ప్రభుత్వం కూడా స్పందించి, కేరళ ప్రభుత్వానికి అనేక సందర్భాల్లో ప్రస్తావించింది. అయినా మెడికల్ వ్యర్థాలను పడేయడం అనేది జరుగుతూనే ఉంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసులు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు.

మరోవైపు గ్రీన్ ట్రిబ్యునల్ బోర్డు కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని మూడు రోజుల్లో వ్యర్థాలను తొలగించాలని కేరళ రాష్ట్ర కాలుష్య నియంత్ర మండలిని ఆదేశించింది. డిసెంబర్ 23 లోగా ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ట్రిబ్యునల్ ఆదేశించింది. ప్రమాదకరమైన వైద్య వ్యర్థాలను ఇలా పడేసి వెళ్లడంపై చెరువు అనంతపురం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌పై చర్యలు తీసుకోవాలని కేరళ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఫిర్యాదు చేసింది.

గ్రామీణ ప్రాంతాలకు సమీపంలో వ్యర్థాలు వేయడంతో స్థానికులు రోగాల పాలవుతున్నారు. అటు అటవీ ప్రాంతంలో ప్రమాదకరమైన వ్యర్థాలను పడేయడంతో వన్యప్రాణులకు సైతం ప్రమాదం ఏర్పడుతోంది. ఇదే విషయమై తమిళనాడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కేరళ ప్రభుత్వం తీరుపై సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు కూడా ఫిర్యాదు చేసింది. కేరళ నుంచి తమిళనాడులో వ్యర్థాలను పడేసిన అంశంపై అన్ని ఆధారాలు ఉండడంతో కేరళ ప్రభుత్వం దీనిపై గట్టిగా మాట్లాడలేని పరిస్థితి. చెరువు అనంతపురం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ చేసిన నిర్లక్ష్యానికి కేరళ ప్రభుత్వం సమాధానం చెప్పుకునే పరిస్థితి రావడంతో కేరళలో విపక్షాలన్నీ ప్రభుత్వం తీరును తప్పు పడుతున్నాయి.

# అంతుచిక్కని వ్యాధితో 8 మంది మృతి.

రాజౌరి, డిసెంబర్ 20: జమ్మూ కాశ్మీర్‌లో గుర్తుతెలియని వ్యాధితో వరుస మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా ఈ రాష్ట్రంలోని రాజౌరీ జిల్లాలో అంతుబట్టని వ్యాధితో ఎనిమిది మంది మరణించారు. ఇక్కడి ఆసుపత్రిలో బుధవారం మరో చిన్నారి ఈ అంతుబట్టని వ్యాధికి బలైంది. దీంతో ఒక్కసారిగా అక్కడి ప్రభుత్వం ఉలిక్కిపడింది. ప్రభావిత గ్రామంలో కేసులు, మరణాలపై దర్యాప్తులో సహాయం చేయడానికి కేంద్ర నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు అంతుచిక్కని వ్యాధిని గుర్తించడానికి బయోసేఫ్టీ లెవల్ 3 (%దీూా%-3) మొబైల్ లాబొరేటరీతో రాజౌరికి వచ్చారు.స్థానికంగా నివాసం ఉంటున్న మహ్మద్ రఫీక్ అనే వ్యక్తి కుమారుడు అష్ఫాక్ అహ్మద్ (12) జమ్మూలోని ప్రభుత్వ వైద్య కళాశాల (%+వీజ%)లో 6 రోజుల పాటు చికిత్స పొందుతూ బుధవారం మరణించాడని అధికారులు తెలిపారు. బాలుడిని మెరుగైన వైద్యం కోసం చండీగఢ్‌కు తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మహ్మద్ రఫీక్ కుమారుడు అష్ఫాక్ తమ్ముళ్లు ఇష్తియాక్ (7), నాజియా (4) కూడా గత గురువారం మరణించారు. దీంతో ముగ్గురు కుమారులను రోజుల వ్యవధిలోనే అంతు చిక్కని మహమ్మారి పొట్టన పెట్టుకుందని తల్లిదండ్రులు విలపించారు.

బుధవారం అష్ఫాక్ మృతితో.. కోట్రంక తహసీల్‌లోని బాధాల్ గ్రామంలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. డిప్యూటీ కమీషనర్ (%జ+%) రాజౌరి, అభిషేక్ శర్మ, బాధాల్ గ్రామంలోని పరిస్థితిని అంచనా వేయడానికి తాజాగా కోట్రంక గ్రామాన్ని సందర్శించారు. ఇదే గ్రామంలో 14 ఏళ్లలోపు వయసున్న ఆరుగురు పిల్లలతో సహా ఏడుగురు గుర్తు తెలియని అనారోగ్యంతో మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామంలో సంభవిస్తున్న వరుస మరణాలపై దర్యాప్తుకు బయోసేఫ్టీ లెవల్ 3 (%దీూా%-3) మొబైల్ లాబొరేటరీని కేంద్ర ప్రభుత్వం రాజౌరికి పంపించింది. ఇక్కడి వరుస మరణాలపై దర్యాప్తు చేయడంలో యూనియన్ టెరిటరీ అడ్మినిస్ట్రేషన్‌కు సహాయం చేయడానికి కేంద్ర నిపుణుల బృందం కూడా ఏర్పాటు చేసినట్లు ఓ అధికారి తెలిపారు.

# సినిమా



## బాహుబలి రికార్డ్‌ను బ్రేక్ చేసిన విజయ్ సేతుపతి.



ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో చాలా సినిమాలు వేల కోట్ల కలెక్షన్లు రాబట్టాయి. ఇటీవల విడుదలైన 'పుష్ప 2' చిత్రం కేవలం కేవలం ఆరు రోజుల్లోనే వెయ్యి కోట్లు వసూలు చేసింది. నిజానికి కోవిడ్ తర్వాత సినిమాల వసూళ్లు పెరిగాయి. సినిమా టిక్కెట్ల ధరలు కూడా పెరిగాయి. అయితే ఇండియాలో అత్యధిక వసూళు రాబట్టిన సినిమాల జాబితాలో 'దంగల్' మొదటి స్థానంలో ఉండగా, 'బాహుబలి 2' తర్వాతి స్థానంలో ఉంది. ఈ సినిమాలు విడుదలై ఏళ్లు గడుస్తున్నా ఈ సినిమా రికార్డును మరే సినిమా బ్రేక్ చేయలేకపోయింది. అయితే ఇప్పుడు అతి చిన్న బడ్జెట్ సినిమా 'బాహుబలి' సినిమా రికార్డును బ్రేక్ చేసింది. ఆ సినిమా ఎదో కాదు విజయ్ సేతుపతి నటించిన మహారాజా. కేవలం 20 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన తమిళ చిత్రం 'మహారాజా' ఇప్పుడు 'బాహుబలి' సినిమా రికార్డును బద్దలు కొట్టింది.బాహుబలి 2' సినిమా టోటల్ బాక్సాఫీస్ కలెక్షన్ రికార్డులను ఈ సినిమా బ్రేక్ చేయలేదు. దానికి బదులు విదేశాల్లో ముఖ్యంగా ఒక దేశంలో సినిమా కలెక్షన్లను 'బాహుబలి 2' అధిగమించింది.ఈ ఏడాది జూన్‌లో 'మహారాజా' సినిమా థియేటర్లలో విడుదలైంది. అద్భుతమైన కథ, కథనం, నటనతో సినిమా ఆకట్టుకుంది. ఈ సినిమా ఇండియాలో ఇప్పటికే 180 కోట్లకు పైగా వసూలు చేసింది. కొద్ది రోజుల క్రితం చైనాలో విడుదలైన ఈ సినిమా అక్కడ కూడా అద్భుతంగా వసూళ్లు రాబడుతోంది. చైనాలోని ప్రేక్షకులు 'మహారాజా' సినిమాను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా చైనాలో హౌస్ ఫుల్ షోస్ దూసుకుపోతుంది.మహారాజా' కొద్ది రోజుల్లోనే చైనా బాక్సాఫీస్‌లో 76.50 కోట్ల రూపాయలు వసూలు చేసింది. రాజమౌళి దర్శకత్వం వహించిన బాహుబలి 2 చైనా మార్కెట్‌లో రూ.64 కోట్లు రాబట్టింది. ఇప్పుడు 'బాహుబలి 2' రికార్డును బద్దలు కొట్టిన 'మహారాజా' చైనా బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల వసూళ్లను రాబట్టడం విశేషం. అంతే కాదు 'దంగల్' సినిమా రికార్డును కూడా బద్దలు కొట్టే సూచనలు కనిపిస్తున్నాయి. విజయ్ సేతుపతి ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా నటించారు. ఈ చిత్రానికి నితిలన్ స్వామినాథన్ దర్శకత్వం వహించారు. కేవలం 20 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఇప్పటికే 250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

## శీతాకాలంలో ఒంట్లో చలిని తరిమేసే సూపర్ స్నాక్స్..



చాలా మంది ఫిట్‌గా ఉండాలని కోరుకుంటారు. ఇందుకోసం సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే చలికాలంలో ఆరోగ్యం మరింత జాగ్రత్తగా ఉండేలా చూసుకోవాలి. చలికాలంలో సరైన ఆహారం తీసుకుంటే శరీరానికి సహజమైన తాజాదనాన్ని, శక్తిని అందిస్తాయి. అలాగే చలికాలంలో ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండటానికి కూడా సహాయపడతాయి. కాబట్టి ఈ కాలంలో ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం..స్వీట్లు

చలికాలంలో స్వీట్లను తినాలనిపించడం సర్వసాధారణం. దీని కోసం చక్కెరకు బదులుగా బెల్లం వాడితే మంచిది. బెల్లం తీపి రుచిని మాత్రమేకాకుండా, శరీరానికి మేలు చేసే ఐరన్, ఖనిజాలను కలిగి ఉంటుంది. శరీరానికి పోషకాలను అందించే ఖర్జూరం, అంజీర్ పండ్లు, కొబ్బరి వంటి సహజ పదార్థాల ద్వారా స్వీట్లను తయారు చేసుకోవచ్చు. శాతం 70 కంటే ఎక్కువ కోకో ఉన్న డార్క్ చాక్లెట్ కూడా మంచి ఎంపికే.

హెర్బల్ టీలు

తులసి, అల్లం, దాల్చిన చెక్క, చమోమిలే వంటి హెర్బల్ టీలు శరీరాన్ని వేడిగా ఉంచడమే కాకుండా జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తాయి. తులసి, అల్లంతో చేసిన టీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దాల్చిన చెక్క, చమోమిలే టీ ఒత్తిడిని తగ్గిస్తుంది. నిద్రను మెరుగుపరుస్తుంది. గొంతుకు ఉపశమనం కలిగించడానికి, జలుబు, దగ్గును నివారించడానికి టీలో కొంచెం తేనె కలుపుకోవాలి.

డ్రై ఫ్రూట్స్, నట్స్

వాల్ నట్స్, జీడిపప్పు, బాదం, ఎండుద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్ చలికాలంలో తింటే మంచిది. వీటిల్లో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది. అంతేకాకుండా, డ్రై ఫ్రూట్స్ శరీరానికి వేడిని అందిస్తాయి. వీటి వినియోగం ముఖ్యంగా చలికాలంలో శరీరంలోని రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

వేడి సూప్

చలికాలంలో వేడి సూప్ శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థను నయం చేస్తుంది. ఆహారంలో మిక్స్ వెజిటబుల్ సూప్ లేదా బఠానీ సూప్‌ను చేర్చుకోవచ్చు. ఈ సూప్‌లలో శరీరానికి అవసరమైన పోషకాలు శక్తిని అందిస్తాయి. సూప్‌లో కొన్ని అల్లం, వెల్లుల్లి ముక్కలు జోడించడం వల్ల ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఈ రెండు పదార్థాలు జలుబు, దగ్గు నుండి రక్షించడంలో సహాయపడతాయి.

సూపర్ ఫుడ్స్

మిల్లెట్ లడ్డూలు చలికాలంలో ఆరోగ్యకరం. రాగి లడ్డులో ఫైబర్, ఐరన్ ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతాయి. మిల్లెట్ లడ్డూలలో శక్తిని పెంచే ప్రోటీన్ ఉంటుంది. ఈ లడ్డూలు తింటే రుచిగా ఉండటమే కాకుండా శరీరం వెచ్చగా ఉంటుంది.

మిల్లెట్ చిప్స్, బీట్‌రూట్ చిప్స్


మిల్లెట్ చిప్స్, బీట్‌రూట్ చిప్స్ వంటి రుచికరమైన స్నాక్స్ చలికాలంలో తినడానికి చాలా బాగుంటాయి. మిల్లెట్ చిప్స్ జీర్ణక్రియలో సహాయపడే అధిక ఫైబర్, ఖనిజాలు సహజంగా లభిస్తాయి. బీట్‌రూట్ చిప్స్‌లో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి రక్తహీనతను తొలగించడంలో సహాయపడతాయి.

## ఐఫోన్ కంటే తక్కువ ధరల్లో బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్..



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగం మరింతగా పెరుగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాల వైపు అడుగులు వేశాయి. దీంతో చాలా కంపెనీల నుంచి ఈవీ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. ఇంకా మరిన్ని టూవీలర్, ఫోర్ వీలర్ వాహనాలు అందుబాటులోకి రానున్నాయి. ఇక చేతక్ స్కూటర్ గురించి అందరికి తెలిసిందే. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో బజాజ్ చేతక్ మార్కెట్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటోంది. ఇక తాజాగా మరో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. చేతక్ 35 సిరీస్‌లో 3501, 3502 పేరిట రెండు వెర్షన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 3501 అనేది ప్రీమియం మోడల్. దీని ధర రూ.1.27 లక్షలు (ఎక్స్‌షోరూమ్, బెంగళూరు) కాగా.. 3502 మోడల్ ధర రూ.1.20 లక్షలుగా నిర్ణయించింది కంపెనీ. ఇదే సిరీస్‌లో 3503 మోడల్‌ను త్వరలో తీసుకురానున్నారు. అయితే ఐఫోన్ ఉన్న ధరల్లో ఈ స్కూటర్ ధరలు ఉన్నాయి.పాత చేతక్ ఎలక్ట్రిక్ మాదిరిగానే అదే క్లాసిక్ లుక్‌తో కొత్త మోడల్‌ను తీసుకువచ్చింది బజాజ్. ఇందులో 3.5 %ఎౌష్ట్ర% బ్యాటరీ, 4%ఎౌ% మోటార్‌ను అమర్చింది కంపెనీ. ఈ స్కూటర్ 73 కిలోమీటర్ల టాప్‌స్పీడ్‌తో దూసుకెళ్తుంది. సింగిల్ ఛార్జ్‌తో 153 కిలోమీటర్లు వరకు ప్రయాణించవచ్చని కంపెనీ చెబుతోంది. బ్యాటరీని 3 గంటల్లో పూర్తిగా ఛార్జ్ చేయొచ్చని తెలిపింది. ఇందులో 5 అంగుళాల టచ్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే అందించింది కంపెనీ. ఇందులో మ్యాప్స్‌తో పాటు కాల్ ఆన్సర్/ రిజెక్ట్, మ్యూజిక్ కంట్రోల్ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి. జియో ఫెన్స్, థెఫ్ట్ అలర్ట్, యాక్సిడెంట్ డిటెక్షన్, ఓవర్‌స్పీడ్ అలర్ట్ వంటి భద్రతాపరమైన ఫీచర్లు సైతం ఉన్నాయి.2020 నుంచి బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ వాహనాలను విడుదల చేసింది. ప్రస్తుతం 3201, 3202, 2903, 3201 స్పెషల్ ఎడిషన్ పేరిట నాలుగు వెర్షన్లను అందుబాటులో ఉన్నాయి. ఇప్పటివరకు 3 లక్షల చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ల విస్తరణ మరింతగా పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కంపెనీ చెబుతోంది.

## తనే కాబోయే జహీర్ ఖాన్! ఏకంగా దేవుడే ట్వీట్ వేసాడు చూడండి!



ప్రపంచవ్యాప్తంగా "క్రికెట్ గాడ్"గా పేరుపొందిన సచిన్ టెండూల్కర్, అట్టడుగు ప్రతిభకు ఎల్లప్పుడూ తోడుంటాడు. ఈ మధ్యనే, రాజస్థాన్‌కు చెందిన యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ సుశీలా మీనా బౌలింగ్ ప్రతిభను ప్రదర్శించే వీడియోను '%ఠ%' లో పంచుకున్నారు. ఈ యువ బౌలర్ బౌలింగ్ యాక్షన్, టెండూల్కర్‌కు భారత దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్‌ను గుర్తు చేసింది. ఆమే చాలా సహజంగా బౌలింగ్ వేస్తుందని.. చూడటానికి అద్భుతంగా ఉందని పేర్కొన్నారు! సుశీలా మీనా బౌలింగ్ యాక్షన్‌లో జహీర్ ఖాన్ పోలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంటూ ఆయన వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు.వీడియోలో సుశీలా తన అద్భుతమైన బౌలింగ్‌తో క్రికెట్ ప్రేమికులనే కాదు, లెజెండ్స్‌ను కూడా ఆకట్టుకుంది. ఈ వీడియో వైరల్ అవడంతో, గ్రామీణ భారతదేశంలో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభ గురించి చర్చలు మళ్లీ మొదలయ్యాయి. పల్లెటూరికి చెందిన పాఠశాల విద్యార్థిని అయిన సుశీలా, భారతదేశ మారుమూల ప్రాంతాల్లో ఉండే గొప్ప ప్రతిభకు, సంకల్పానికి ఓ ఉదాహరణ. టెండూల్కర్ వంటి దిగ్గజ క్రికెటర్ ఆమె ప్రతిభను గుర్తించడం, ఆమెలాంటి ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచింది. టెండూల్కర్ తన వినయం, ఆటపట్ల మక్కువతో పాటు యువ ఆటగాళ్లను గుర్తించడం, వారిని ప్రోత్సహించడం ద్వారా మాస్టర్‌గా నిలిచారు. ఆయన గుర్తింపు యువ క్రికెటర్లకు మైలురాయిగా, క్రికెట్ ప్రపంచంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి పునాది రాయి వేసినట్లే.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..